నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023
NALGONDA
పేజీలు : 8
PAGES



నల్లగొండలో కౌంటింగ్ హాల్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు

# నేడే కౌంటింగ్

## ఉదయం 8గంటల నుంచి ప్రారంభం

### 8:45కు తొలి రౌండ్ ఫలితం వచ్చే అవకాశం

**ఎప్పుడెప్పుడా అని అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం తేలనున్నాయి.** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 8గంటల నుంచి నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి పట్టణాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించిన తర్వాత ఈవీఎంల ఓట్లు లెక్కిస్తారు. లెక్కింపు కోసం ఒక్కో నియోజకవర్గానికి 14టేబుళ్లు ఏర్పాటు చేశారు. రౌండ్ల వారీగా ఆయా నియోజకవర్గాల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈవీఎంలు కావడంతో ప్రతి 15నుంచి 20 నిమిషాలకో రౌండ్ ఫలితం తెలిసే అవకాశం ఉన్నది. ఉదయం 8:45 గంటల వరకు ప్రతి నియోజకవర్గంలోని తొలి రౌండ్ ఫలితం వెల్లడి కావచ్చని అంచనా. గంటకు 3నుంచి 4 రౌండ్ల ఫలితాలు రానుండగా.. ఉదయం 11 గంటలకు ఫలితాల సరళి స్పష్టం కానుంది. మధ్యాహ్నం 2గంటల వరకు తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. నల్లగొండలో 6, సూర్యాపేటలో 4, భువనగిరిలో 2 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇందుకోసం నల్లగొండలో మిర్యాలగూడ రోడ్డులోని అనిశెట్టి దుప్పలపల్లి సమీప గోదాముల్లో, సూర్యాపేటలోని వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో, భువనగిరిలో అరోరా ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. పటిష్ట బందోబస్తు నడుమ ఓట్ల లెక్కింపు జరగనుండగా.. ఎన్నికల కమిషన్ అనుమతితో జారీ అయిన పాస్‌లు ఉన్న అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో కట్టుదిట్టమైన మూడెంచల భద్రతను ఏర్పాటు చేశారు.

*– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ)*




సూర్యాపేటలో ఓట్ల లెక్కింపు కేంద్రంలో పూర్తయిన ఏర్పాట్లు

- 11గంటల వరకు ఫలితాల సరళి స్పష్టం
- మధ్యాహ్నం 2గంటల వరకు తుది ఫలితం
- ఉమ్మడి జిల్లాలో మూడు చోట్ల లెక్కింపు కేంద్రాలు
- నల్లగొండలో 6 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు
- సూర్యాపేటలో 4, భువనగిరిలో 2 స్థానాల కౌంటింగ్
- ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
- కౌంటింగ్ వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు
- ఎన్నికల కమిషన్ పాస్ ఉంటేనే కేంద్రాల్లోకి అనుమతి
- కౌంటింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

మధ్య పేజీల్లో..

# 3రోజుల్లో ₹4.37కోట్లు

8లో..

## ఆర్టీసీకి కలిసివచ్చిన ఎన్నికలు



శాసనసభ ఎన్నికలు ఆర్టీసీకి భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. పోలింగ్ ముందు రోజు నవంబర్ 29నుంచి డిసెంబర్ 1వరకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోయే వారితో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. దాంతో మూడు రోజుల్లోనే నల్లగొండ రీజియన్‌కు రూ.4,37,22,000 ఆదాయం వచ్చింది. నల్లగొండ డిపో రూ.97.74లక్షల ఆదాయంతో జిల్లా రీజియన్‌లో అగ్రస్థానంలో నిలిచింది.

*– నల్లగొండ సిటీ, డిసెంబర్ 2*

- నల్లగొండ రీజియన్‌కు భారీగా ఆదాయం
- రూ.97.74 లక్షలతో నల్లగొండ డిపో అగ్రస్థానం

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

- కార్తీకమాసం, వీకెండ్ కావడంతో పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు
- తెల్లవారుజాము నుంచే దీపారాధనలు
- వైభవంగా స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవం

8లో..



యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ప్రధానాలయం క్యూలైన్‌లో భక్తులు